# నౌకరి

'నివిచ్చిన దరఖాస్తు యేమయిందిరా?'

'బుట్టదాఖిల్.'

'పెట్టు మరో దరఖాస్తు... చేతిలో లేదాక చిల్లిదమ్మిడీ. గుజరాన్ జరిగే జరియా నువ్వు నౌకరీ సంపాయిస్తేనే కాని కాదు, కొండెక్కి దిరి చూస్తున్నట్లు చూస్తున్నా...'

మా నాయనమాటలు వినేసరికి చురచురా మంటలెత్తినయి. అయితే మళ్ళీ నెమరుకు వచ్చింది. మొదట్నించి ఆయన సంపాయించుకున్న మంచిపేరు ఇమానంతోనే. ఆయన యిప్పుడూ, పని చేతకాకున్నా, గర్తుక్కైన ఆ దొరగారిదగ్గర మునుపటి తర హానే ఏదో నాల్గు పైసాలు సంపాయించి మమ్మల్నందర్నీ కూచోపెట్టి తినిపిస్తున్నాడు. అతికష్టంతో నన్ను చదివించాడు. ఆయనే ఉప్పిడి ఉపవాసాలు చేస్తూ ఎట్లానో. బస్తీలో మజాగా సినిమాలూ చూసుకుంటూ, హోటళ్ళలో తింటూ, పాన్ బీడా సిగరెటు ఉడాయిస్తూ ఉండడం కాకుండా మధ్యమధ్య లేచే పిల్లతహారీకుల సందట్లో, ప్రతిఅయిందానికీ కానిదానికీ చేసే హర్‌తాల్ (*Strikes*) తో చదువంతా నాశనమై రెండేండ్లు యింతేహాన్ (పరీక్ష) లో తప్పి, ముప్పతిప్పలమీద ఈ మార్చి నెల యింతేహాన్ (పరీక్ష) లో దర్జె సువ్వం (*3rdClass*) లో కామ్యాబ్ (*Pass*) అనిపించుకున్నా. నా కామ్యాబ్ అనేమాట వినాలనీ, ఆ తరవాత ఏదైనా నౌకరీ చేస్తుంటే చూడాలనీ మా నాయన తడపాయిస్తూ (అల్లాడుతూ) ఉండేవాడు. ఏరకంగానో ఓరకంగా మెట్రిక్ కామ్యాబ్ పని ముగిసింది. అబ్ రహా-నౌకరీ మిగిలింది. మాటల రవానగీలో నౌకరీ అనేశా—దీన్నే తెలంగీలో ఉద్యోగం అంటారుగదూ! మాటల్లో ఫరఖ్ యెంత ఉన్నా కావలసింది నతీజా. అసలు రోజురోజుకు బఢాభఢాయించిపోతున్న కరువు. దాంట్లో బేరోజ్ గారీ-(*Employment*) చాలా కష్టతరమైపోతున్న బేరోజ్ గారీని చూచి బేజార్ అయ్యి ఆఖరుకు మాలో పెద్దలు కొందరు సర్కార్ ములాజిమత్ (*GovernmentService*) లో నాన్‌ముల్కీలు ఉండటంవల్ల అని, కొలంబస్ అమెరీకాను కనిపెట్టినట్లు కనిపెట్టారు. నేను హష్తుం (*VIII Class*) చదివే రోజుల్లో ఒక తహరీక్...దీన్ని తెలంగీలో యేమంటారోకాని తెలిసినవాళ్లు మతలబ్ మీద దయచేసి తెలుసుకోవాలి. ఏదైతేనేం, ముల్కీలగురించి తీశాం. అంతా మేమే. ఎవరు గైర్ ముల్కీలు? అంటే అక్కడక్కడ కనపడే స్నేహితులు చాలామంది నాన్‌ముల్కీలు – బి. యేలు, గియ్యేలు చదివి, భామభామాకు వచ్చేములాజిమత్ లు (*Employments*) అన్నీ గ్రద్దలు కోడిపిల్లలను తన్నుకపోయినట్లు యెత్తుకపోతున్నారు. ఫిల్ ఫయిల్ (*at present*) వాళ్లను నిజంగా వెళ్ళగొడితే మా యస్టేట్‌లో కనబడే బేరోజ్ గారీ అంతా పోతుంది. హాల్‌చల్ (గడబిడ) చేసినాం.

హత్తాకే (తుదకు) జబర్దస్తీనా కొట్టి వెళ్లగొట్టాలనీ యిండ్లమీద పడ్డాం—'బోరియా బిస్తర్ చంకబెట్టుకొని చలోమహారాజ్ రాజమండ్రీకి'—గో బ్యాక్...గో బ్యాక్. అని గల్లంతు లేపాం. నా చేతులతోనే, పాపం ఆయన పేరేమో గుర్తులేదు...చాలా రోజులు గుజరాయించటంవల్ల యాదిలేదు, పోనీలెండి, నెత్తిమీద కొట్టబోతే కన్ను చితికింది ఆయనకి. ఇంట్లో పిల్లలు గోవీ అని ఏడ్చారు. ఆయన భార్య' ఆయనా కాళ్ళ వేళ్లా పడ్డారు. అనజ్జారా (*Scene*) నా దృష్టిలో తాజాగా ఉంది.

'మేమునీ సాటి తెలుగువాళ్ళం. ఎం. ఏ. దాకా చదివాను. లా గ్రాడ్యుయేటు (*Law Graduate*) ను కూడా. ఏదో బ్రతుకు తెరువుకోసం వచ్చాం. మనం అంతా భాషలో, సంస్కృతిలో ఒకటి. చంపెయ్యండి. ఈ నా భార్యను, నా పిల్లల్ని. నా ఆత్మకు శాంతి ఒక తెలుగు సోదరుడు చంపాడంటే. నేను మాత్రం హృదయపూర్వకంగా మీకు కృతజ్ఞుణ్ణి. చంపారంటే...బ్రతుకు దెరువులేని బ్రతుకు కంటే చావే మేలు. నీవు వ్యక్తిగా పగబూని రాలేదుగదా! నువ్వేం చేస్తావు? నీమీద నాకేం ద్వేషంలేదు...' అంటూ ఎంతో గొప్పగా చెప్పాడు.

ఆయన్ను, ఆయన పిల్లల్ని, ఆయన కుటుంబాన్నీ ఢీల్ వదలకుండా బేమురవ్వత్ (మొహమాటము లేనట్టు) గా దండా సాపు చేశాం. (క్రరతో బాదాం). చదువుకునే బళ్లల్లో ఉన్న బల్లలు కుర్చీలు, రోడ్డుమీది లాంతరులు పుర్జాపుర్జా (ముక్కముక్కలు) అయ్యేట్లు పగులగొట్టాం. ఇదంతా విద్యార్థి బలం. ఏమన్నా అంటే రెచ్చిపోతుందని కొందరు. ఈ గొడవలు జరిగితే తమకు లాభసాటీగా ఉంటుందని మాటల్లో ప్రోత్సహిస్తూ కొందరు - అందరు తమతమతావుల్లో గమ్మునా కూర్చున్నారు, ఫైరింగ్ లు జరిగితే, లాటీఛార్జీలు జరిగితే అనుభవించింది మేము.

మా కంటికి హుకూమత్ (ప్రభుత్వం) అన్నా, గైర్ ముల్కీమనిషి అన్నా శత్రువులుగా కనబడేవారు. అనుకునేసరికే వాటంతటవే నోట్లో పండ్లన్ని యిసుకలాగా పరపరా కొరికేది. ఇదే తరహా నాదోస్తులంతా. మమ్మల్ని దూరంనుంచి చూచినారంటే సరి 'యమదూతలు రా!' వీళ్ళకళ్ళల్లో పడగూడదని పాపం గైర్






# ★ నౌకరి ★

ముల్కీలు దూరం దూరంనుండే - 'సటక్ సీతారాం' అయ్యేవాళ్లు. బహార్ హాల్ అదీ ఒకరోజు - మేమంతా ప్రభువులం - మాదెబ్బ చెప్పితే కిందినుంచి పైదాకా హడలెత్తి పోయిందిలే అని గర్వంగా పోజు పెట్టి తిరిగేవాళ్ళం.

ఆ గర్మీ పోయింది. పాటి ఆంధ్ర దేశంలో, ఆంధ్రజిల్లాలవాళ్ళే ముఖ్యంగా యింత బేరహిమీ (నిర్దయ)తో హింసలకు తెగబడ్డారని మోగిపోయింది. మానాభిమానాలు రత్తీ బరాబరుగా మరచిపోయినాం.

ఇప్పుడు నౌకరీకి సర్కార్ దప్తర్ (*Office*) లకు పోతే, బీ. ఏ. కామ్యాబ్ అయినావా? అంటారు. జాయదాదులు (*Vacancies*) లేవంటారు - లేదయ్యా! నేను ముల్కీ తహరీకులో ప్రముఖ పాత్ర వహించి కొందరు నాన్ ముల్కీలను వెళ్లగొట్టానని చెప్పబోయాను. పూర్వం కాంగ్రెసులో పనిచేసి, జెయిళ్ళలో పడ్డామంటే నౌకరీలు, భూములు యిచ్చినట్లు యిస్తారని. కాని అది భారతీయచట్టంకు విరుద్ధమయిందట - బుద్ధి బుద్ధి! అఫ్‌సోస్! తెలిసిందికాదు మొదట - మాదేశం అంటే భారతదేశం - హిమాల్యా నుండి రాస్‌కుమారీ (కన్యాకుమారీ) వరకు ఉన్న హిందూదేశమట. అరె భాయీ! ముల్కీ సదాఖతునామా కవచాలు ధరించి బేరోజుగారిమీద హమ్లా (*Attack*) చేద్దామనుకుంటే అదీ బేకార్ అయిపోయింది.

జరిగిన గాధ అంతా చాలా పెద్దది - ముఖ్తసిర్ యేమంటే యిప్పుడేంచేయాలా? అని. పొరపాటైంది. ఆ తహరీకురోజుల్లో నే మాకోసం కొన్ని జాయదాద్‌లు (*Vacancies*) ముఖ్తస్ (*Reserve*) చేయించుకోవలసింది. అట్లా చేయించుకుంటే యిప్పుడు రుఖ్ మరాయించుకుంటూ (నెత్తిబాదుకుంటూ) నౌకరీలు యిచ్చేవాళ్లు - కాని యిప్పుడు పోయి మాకు ములాజిమత్‌లు యివ్వకుంటే మేమేం చెయ్యాలని అడిగితే, యేమన్నా చేసుకోండి - చేతిపనులు నేర్చుకోండి - కూలీ చెయ్యండి - ఎంత

**దేవదాసి**

అజంతా కుడ్యచిత్రం ఆధారంగా శ్రీ పి. నాగేశ్వరరావుగారు చిత్రించిన చిత్రం.

మందికని నౌకరీలు యివ్వగలం - ప్రతి సంవత్సరం యిన్ని వేలమంది చదివినవాళ్లు వస్తున్నారు. ఇన్ని వందలు మట్టుకే కాళీలు (*Vacancies*) వెళ్తున్నాయి. కాళీలు మించి నౌకరీలు యెట్లా యిస్తాము? అంటూ యేవేవో బేజరూరత్ లెక్కలన్నీ చూపిస్తారు. కచేరీలల్లో దరఖాస్తు పెట్టి పెట్టి, తిరిగి తిరిగీ బేజార్ అయిపోయి, నా కాళ్ళ చెప్పులు అరిగిపోతున్నాయి. ప్రతిసిరస్తా (*Department*), జంగలాత్ (*Forest*) తాలీమాత్ (*Education*) మాల్ (*Revenue*) జిరాయత్ (*Agriculture*) అదాలత్ (*Judicial*) అరరే! ఒకటనీ ఒకటి కాదనా! తోబాతోబా! అన్నీ సిరస్తాలల్లో 'జాయదాద్ నహీఁ'?- (*No Vacancies*) అనేమాటే - ఎంతో కాళ్లుచేతులు కొట్టినా అదృష్టమెంతో అంతే!...పఢే ఫార్సీ బేచే తేల్ (ఫార్సీభాష చదివి నూనె అమ్ముకొని బతికినాడు) అన్న సామెతగా ఉన్నది నా బ్రతుకు-

మళ్లీ మా వాయనకు చెప్పి ఆయన మనస్సుకు తక్లీఫు (కష్టము) యివ్వటం యెందుకు? - మాట్లాడకుండా ఏ వర్క్ షాప్ (*Work - shop*) లోనో ప్రవేశించి, మోటార్లు సైకిళ్లు వగైరా రిపేరింగు పనులు నేర్చుకొని దుకాణం పెట్టుకోవడం మంచిదని సూటుకేసు తీసుకొని బొంబాయికి బయలుదేరా - అక్కడ 'ముల్కీ తహరీకులో పని చేశావా' అంటే 'నాకేం తెలియదు బాబూ - అల్లాఖసం - ఆదేవుని తోడు... నేనూ మీతోపాటు ఒక భారతీయుణ్ణే' అని ప్లేటు బదలాయించి సమాధానం చెప్పుతా - అనుకుంటూ, నేను చేసిన పాపం తహరీకు బేమతలబ్ అయిపోయిందని అఫ్సోస్ చేస్తూ-

గర్ర్ గుర్ర్ అంటున్న నా చెవులకు కఠోరంగా వినబడుతున్నది. ఇది వర్క్ షాప్‌లో మిషన్ల చప్పుడు అయ్యి ఉండొచ్చుననుకున్నా. కండ్లు నులుముకొని చూచా - బాగా కండ్లు విప్పి, నిద్రమబ్బు విడిచి తెలివితెచ్చుకొని చూచా - ఎట్లా చూచినా అంతే - రెండు పిల్లులు ఒకదానిమీద యింకోటి పడి కరుచుకుంటున్నాయి. ★



కన్న తల్లి

—శ్రీ బి. రామకృష్ణ,

## గ[illegible] మనిషి [illegible]

ఆరోజు నాకు ఏదో పనిపడి పొరుగూరికి పోతున్నాను. రైలు ఇంకా రాలేదు. ప్లాట్‌ఫారంమీద వుండే ఒక బెంచీ చివరను పోయికూర్చున్నాను.

నా ప్రక్క నేవున్న ఒక వ్యక్తి—

ఆయన తొడుక్కొన్న బట్టలూ అవీ చూస్తే—బాగా డబ్బువున్న ఆసామిలాగే కనిపించాడు. ఆయన ఏమిటో తనలో తనే మాట్లాడుకొంటూ ఒకసారి 'హ్హా...హ్హా' అని నవ్వుతున్నాడు. మళ్ళీ ఒక క్షణం ఆగి 'ఛీ...ఛీ' అనుకుంటూ మొఖం చిట్లిస్తున్నాడు. ఈ కలాపం బాగా అరగంటదాకా గడిచాక, యిక నేను వుండబట్టలేక, ఆయనతో పరిచయం చేసుకొని మాటల్లోకి దించాను. మాటల ధోరణిలో పట్టుకొని అడిగేశాను – "ఇందాకటినుంచీ మీరు ఏమిటో 'హ్హా...హ్హా' 'ఛి...ఛి...ఛి' అనుకుంటున్నారు—ఏమిటి విశేషం" అని.

"ఎబ్బే – ఏమీ లేదండి. మావాళ్లు మెయిల్‌కు వస్తున్నామని జాబు వ్రాశారు. వాళ్ళకోసం స్టేషన్‌కు వచ్చాను. తీరా వచ్చాక ఆ మెయిల్ 3 గంటలు లేటు అని తెలిసింది. ఈ మూడుగంటలకాలం యిక్కడ ఒంటరిగా ఎలా గడపాలో తెలియక, వెనుక నే చదివిన నవ్వుపువ్వులన్నీ వరసగా జ్ఞాపకం చేసుకుంటున్నాను. వాటిలో యిదివరకు ఎవరూ వాడని వాటినైతే హ్హాస్తున్నాను. పాత వాటినే మళ్ళీమళ్ళీ చెప్పేవాళ్ళను ఛీత్కరిస్తున్నాను." అన్నాడు ఆ పెద్దమనిషి.